Regd. No. H| 18

విడిపత్రిక 30 పైసలు

శుక్రవారం 8-9-72

యేషియన్
పెయింట్సు కంపెనీ
ఆఫ్‌వైట్ రంగులు అన్నియు
కంపెనీ వెలలకే మావద్ద
లభించును.
మద్రాసుకు పోనవసరంలేకుండానే!
మాదాల బాలతిమ్మయ్య,
సంతపేట — నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 44 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 36

11-9-72 సోమవారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
The Horse Men
ది హార్స్ మెన్
ఒమర్ షరీఫ్ నటించిన బ్రహ్మాండమైన గుర్రపుస్వారీలుగల చిత్రం.
కలర్.

# ఇస్మాయిల్ ఇంటికి పోవల్సినఅవసరం తప్పేనట్లేవుంది!

(మా హైదరాబాదు విలేఖరి)

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు శ్రేణులలో ఎన్ని కలు జరుగుతవి వరి పోరు మక్కలా దివ్వెన ఎగసి రాష్ట్ర రాజకీయాల్లో దగద్ధగాయమానంగా మెరిసిపోయిన ఇస్మాయిల్ భవిష్యత్తు ఏమిటి అనే విషయం ఇంకాకి అగమ్యగోచరంగా వుంది.

చల్లపోయిన కాంగ్రెసు అధ్యక్షుడు సంజీవయ్యగారి ధర్మమా అని వీరు దూకలేకుండా అనుకోని ఇస్మాయిల్ రాష్ట్ర కాంగ్రెసు రథసారధి అయారు; ప్రధాని ఇందిరాగాంధి పుణ్యమా అని ముఖ్యమంత్రి పి. వి. నరసింహారావు రథికుడు అయాడు; కాంగ్రెసు ఎన్నికల రథం శ్రేయ మీద బండిలా పరుగులెత్తి పోయింది; రాజకీయ ప్రత్యర్థులందరూ హతాశులైనారు.

మర్యాదనుండి కీచులాటలు ప్రారంభమైనాయి వహారధులకు, సారధికి మధ్య. ఈ విజయానికి ఎవరికి వారే కారకులమనుకున్నారు. కనీసం ఉపముఖ్యమంత్రిగానైనా కావాలనుకున్నాడు ఇస్మాయిల్ తర్వాత కాబోయే ముఖ్యమంత్రిత్వానికి నాందిగా. రాజస్థాన్‌లో అనుకోకుండా బర్కతుల్లాఖాన్ కాలేదా?

తాపక్రింద నీరుగా, ప్లోపాయిజాలా పనిచేసుకుని పోయాడు ముఖ్యమంత్రి. చివరిసారి ఇస్మాయిల్ మద్దతుండి పి.వి. మంత్రులు ఎన్నికల్లో అధికార కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసినట్లు తనకు రిపోర్టులు చేరాయి'- అని తర్వాత మరి నోరు తెరవలేదు; నోరుపడిపోయింది.

అంతవరకు ఉపముఖ్యమంత్రి కాకపోతే మాని పోయే రెవెన్యూ మంత్రిని అయి భూసంస్కరణ తెర్పిన ఘనతనైనా దక్కించుకోవాలని మహా ఉబలాటపడ్డారు. ముఖ్యమంత్రి అసలు మంత్రిత్వం మాట అటుండగా రాష్ట్ర కాంగ్రెసు నాయకత్వం కూడా అయనకు దక్కనిచ్చేట్టు లేదని తెల్సుకోవడానికి చాలా రోజులు పట్టింది.


అందుకని మౌనంగా రాజీకొని దేనికైనా సిద్ధంగా కూర్చున్నాడు ఇస్మాయిల్. వాడుగను తీసుకున్న రాజనరసింహా కల్లు అచ్చిరాలేదనుకున్నాడు. కల్లు మారాలనుకున్నాడు; కల్లే మారితే ఊరే మారాల్సి వస్తుందనుకున్నాడు.

రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షత్వం ఎవరికియివ్వాలనే విషయంలో ముఖ్యమంత్రి ఏ నిర్ణయం చేసినట్లు కాదుగాని ఇస్మాయిల్‌కు స్పష్టి చెప్పడానికి నిశ్చయించినట్లు తెలుస్తుంది.

అయితే ఇస్మాయిల్‌ను తనపదవినుండి దిగిపోనివ్వడానికి మాత్రం సిద్ధంగా లేడు. ఎందుకంటే ప్రధాని ఇందిరతో తనపై చాడీలు చెప్పే 'మిత్రుల' సంఖ్యను పెంచదల్చుకోలేదు; అలాగని రాజకీయాలలో ఉండనివ్వదల్చుకోలేదు.

పర్యవసానంగా రైల్వే పరిభాషలో చెప్పాలంటే ఇస్మాయిల్ బండిని 'లూప్' లైనులో పెట్టాలనుకున్నాడు; అంటే రాజకీయంగా హత్యయేనన్నమాట అవసరం

—తరువాత 7 వ పేజీలో



రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి 4 వ తేది స్పెషల్ రైల్లో మద్రాసునుండి వెళ్తూ నెల్లూరుస్టేషనులో కాసేపు ఆగారు. చిత్రంలో శ్రీ గిరి గారితో పార్లమెంట్‌లో వెన్నెలకంటి రాఘవయ్య, ప్లాట్‌ఫారంమీద డి. ఆర్. ఓ. శ్రీ మునివెంకటప్ప, ఎస్. పి. శ్రీ శ్రీకాంతరెడ్డి

# పి. వి. వ్యతిరేక వర్గం బలపడబోతున్నదా?

బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిత్వాన్ని "త్యాగం"చేసి సంవత్సరం కావస్తున్నది.

అదే లెక్క ప్రకారం ముఖ్యమంత్రిత్వానికి శ్రీ పి.వి. నరసింహారావువచ్చి ఏడాది అవుతోంది. సరిగ్గా చెప్పాలంటే పదకొండుమాసాలు దాటింది.

త్యాగం చేసిన బ్రహ్మానందరెడ్డిగారు ఆనందంగా "ఇందిరాప్రస్థం"లో ఆస్థాన విద్వాంసుడుగా కాలక్షేపం చేస్తున్నారు.

## హైదరాబాదు లేఖ

రాష్ట్రంలో మాత్రం ముఖ్యమంత్రికి ఇంకా బలం చిక్కడంలేదు. కాంగ్రెసు అయితే 219 సీట్లను గెలుచుకున్నదిగాని ఆయనమాత్రం "నీరసం"గానే వున్నాడు. ఎన్నికలముందు ఆయన ప్రభుత్వం వీరుచేసిందని అధికారానికి కాలవ్యవధి తక్కువని అన్నారు; ఎన్నికల తర్వాత ఆయన నడవడనే భావమే చాలామంది కల్పించారు. కొందరు పెద్దలు అవకాశాలానికి ఎదురుచేసిన విష్ణుచక్రం తిప్పుతున్నారు.

"ఎక్కిపాయుసేవకలు" వర్గం అరిగాక పక్కా పి.వి. నే ముఖ్యమంత్రి అర్హుడిగా కాంగ్రెసు నాయకులు ప్రకటించారు. పల్లి ముఖ్యమంత్రి అయిన పి. వి. మైస్యంగా 18 మంది మంత్రుల పెద్ద దశలవారికి కాకుండా ప్రకటించేవ్యక్తికి 'హామ్మయ్య పి.వి. కి నాయకత్వ శ్రేణి వచ్చింది' అనుకున్నాం.

—తరువాత 7 వ పేజీలో

రావు సన్సు
ట్రాక్టరు, స్కూటరు డివిజన్,
ఉయ్యాలకాల్వరోడ్డు - నెల్లూరు.
అడ్రసు మార్పు
3-9-72 తేదినుండి క్రింది అడ్రసుకు ఆఫీసు మార్చబడినది.
దయచేసి మా ఖాతాదారులు గమనించప్రార్థన.
నెం. 6 పాత పోస్టాఫీసురోడ్డు,
(జిల్లాపరిషత్తు గెస్టుహౌసుకు ఎదుట)
నెల్లూరు.
టెలిఫోను : 634

ఫోన్ 922.
శ్రీ రామకృష్ణ
యాత్రాస్పెషల్ సర్వీసు
7/21 గోపురంవీధి, రంగనాయకులపేట,
నెల్లూరు
రామేశ్వరంతో సంపూర్ణ దక్షిణదేశయాత్ర
మైసూరు దసరా మహోత్సవములకు
స్పెషల్ ప్రోగ్రాం
22 రోజులు ఎయిర్‌బ్యాండు టిలక్సు బస్సు, 2 పూటల భోజనంతో
సీటు 1-కి రూ. 220-00, 18 రోజులు ఆర్డనరిబస్ భోజనం
లేకుండా సీటు 1-కి రూ. 110 లు మాత్రమే.
11-10-72 బుధవారము పంచమి అనూరాధ శుభముహూర్తమున
మా స్పెషల్‌బస్సులు నెల్లూరునుండి బయలుదేరును.
మా స్పెషల్ 73 సం. జనవరి, ఫిబ్రవరినెలలో
సిలోనుయాత్రకు బయలుదేరును.
వివరములకు పై అడ్రసువారితో సంప్రదించండి.
కె. జి. కృష్ణమూర్తి, అర్గనైజరు.

